# అసైన్డ్ భూమికి పట్టా మంజూరు



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 29 మార్చి, 2026 | పేజీలు :08

# గ్యాస్ కొరత లేదు : కలెక్టర్ రాహుల్ శర్మ




వివరాలు మెయిన్‌లో..

# ప్రశాంతంగా 10వ తరగతి గణిత పరీక్ష

## జిల్లా పరిషత్ హై స్కూల్లో పరీక్ష కేంద్రంను పరిశీలన : కలెక్టర్, డిఇఒ రాజేందర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి గణితం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి యం.రాజేందర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, సమయపాలన పాటించాలని కలెక్టర్ తెలిపారు. డిఇఓ చిట్యాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల మరియు సోషల్ వెల్ఫేర్ పాఠశాల, మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , మొగుళ్ళపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగుళ్ళపల్లి, మొట్లపల్లి పాఠశాలను సందర్శించారు. పరీక్ష నిర్వహణ, మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా పరిశీలకులు జనార్దన్ రావు, డిప్యూటీ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్, భూపాలపల్లి జిల్లా లోని గణపురం మండలం ఆదర్శ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల నిర్వహణ తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 3544 మంది విద్యార్థులకు గాను 5గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు వారు తెలియజేశారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ భూపాలపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి, జంగేడు సింగరేణి ఉన్నత పాఠశాల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. మాల్ ప్రాక్టీస్ నిరోధించుటకు రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షించాయని డిఇఓ రాజేందర్ తెలిపారు.

# అవినీతికి అడ్డాగా నిర్మల్ యంత్రాంగం!




# పిల్లలు గొంతు నులిమి. తాను ఉరేసుకొని ....



**ప్రజాపక్షం/కంది** : కంది మండల పరిధిలోని జుల్కల్ గ్రామంలో ఒక మహిళా ,ఆమె ఇద్దరు చిన్నారులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. మక్తల్ గ్రామానికి చెందిన బీర్ల శంకర్(50) ఇచ్చిన పిర్యాదు ప్రకారం ,తన రెండవ కూతురు మమత (27) ను 03022017 ను జుల్కల్ గ్రామానికి చెందిన పట్నం ప్రవీణ్‌కు వివాహం చేశారు. వీరికి మణికంఠ (5) ప్రణయశ్రీ,(2) అనే ఇద్దరు పిల్లలు, ఉన్నారు. 05.01.2026 పట్నం ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మమత మానిసికంగా కృంగిపోయి ఉందని తెలిపారు. శనివారం ఉదయం సుమారు 12.30 గంటల సమయంలో కుటుంబ సభ్యులు ఇంటి తలపులు తెరవకపోవడంతో అనుమానం వచ్చి మద్యాహ్నం సుమారు, 1.00 గంటలకు తలుపులు బలవంతంగా తెరచి చూడగా మమత ఇంటి దూలానికి చీరతో ఉరివేసుకొని మృతి చెందన స్థితిలో కనిపించింది. పక్కనే నేలపై ఆమె ఇద్దరు పిల్లలు మృతదేహాలుగా కనిపించారు. పరిశీలించగా పిల్లల గొంతు బాగంలో గాయాలు ఉన్నట్లు గమనించారు. ప్రాథమికంగా భర్త మరణం వల్ల కలిగిన మానసిక భాదతో మమత తన పిల్లలను గొంతు నులిమి చంపి అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. అయితే అసలు మరణ కారణాలపై స్పష్టత కోసం దర్యాప్తు కొనసాగుతొంది. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ,డీఎస్పీ సత్తయ్య గౌడ్, ప సంఘటన స్థలానికి చేరుకొని మృతిదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు .

# పాకాల వాగులో నీటి విడుదలకు చర్యలు

## మాజీ ఎంపి మాలోత్ కవిత



**ప్రజాపక్షం/గూడూరు;**పాకాల నీటిని వెంటనే విడుదల చేసి మహబూబాబాద్ జిల్లా ప్రజల నీటి సమస్యను తీర్చాలని మానుకోట మాజీ ఎంపి మాలోత్ కవిత డిమాండ్ చేశారు. పూర్తి వివరాలకు వెళ్తే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో సాగు నీటి సమస్య తీవ్రంగా మారింది.గోవిందాపురం లక్ష్మీ పురం దుబ్బగూడెం కట్టుగూడెం రెడ్యాల గ్రామాలకు చెందిన రైతులు పాఖాల వాగు పరివాహక ప్రాంతంలో నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈనేపథ్యంలో బాధిత రైతులు తమ సమస్యలను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత దృష్టికి తీసుకువెళ్లారు.రైతుల ఆవేదనను శ్రద్ధగా విన్న ఆమె పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై వెంటనే స్పందించిన మాలోత్ కవిత సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పాఖాల వాగులో తక్షణమే నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. సాగు నీరు అందుబాటులోకి వస్తే పంటలు కాపాడుకోవచ్చని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్నికల హామీ నెరవేర్చిన సర్పంచ్

## నల్లబెల్లిలో నూతన పోచమ్మ గుడి నిర్మాణానికి శ్రీకారం



**ప్రజాపక్షం/సంగెం :** మండలంలోని నల్లబెల్లి గ్రామంలో నూతన పోచమ్మ గుడి నిర్మాణానికి సర్పంచ్ మేరుగు హేమలత వీరేశం గౌడ్ దంపతులు శ్రీకారం చుట్టారు. గత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గ్రామస్తులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, ఆలయ నిర్మాణానికి వారు పునాదిరాయి వేశారు (ముగ్గు పోశారు).గ్రామంలో సుమారు 250 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన పోచమ్మ గుడి గత కొంతకాలంగా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దాదాపు 30 ఏళ్లుగా ఈ గుడి పునర్నిర్మాణానికి నోచుకోలేదు. ఈ నేపథ్యంలో, గత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మేరుగు వీరేశం గౌడ్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. తాము గెలిస్తే నూతన పోచమ్మ గుడిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నాడు ఇచ్చిన ఆ మాటకు కట్టుబడి ఆయన స్వయంగా గుడి నిర్మాణ పనులను ప్రారంభించారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల నెరవేరుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ఆలయ శంకుస్థాపన (ముగ్గు పోసే) కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఇతర ప్రజాప్రతినిధులు, విశేష సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే నాపై అక్రమ కేసులు

## మాజీ ఎంపిపి జక్కా అశోక్ యాదవ్

**ప్రజాపక్షం/ చెన్నారావుపేట:** రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు పెడుతున్నారని మాజీ ఎంపిపి జక్కా అశోక్ యాదవ్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపులో భాగంగా తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి వద్ద అనుచరుడిగా చలామణి అవుతున్న సూదిని అజయ్ రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం మండలంలో చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. మండలంలోని కాంట్రాక్టు పనుల్లో తన పెత్తనం సాగించేందుకు తన రెడ్డి సమాజవర్గనికి చెందిన ఇద్దరు లీడర్లను మండలంలో చలామణి చేయించడానికి కుట్రలు భాగంగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. వారిని పెద్ద నాయకులుగా చూపించుకునేందుకు అజయ్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తన బంధువు అయిన ఏసిపి రవీందర్ రెడ్డి , ఎస్ఐ రాజేష్ రెడ్డిలపై ఒత్తిడి తెచ్చి నాపై అక్రమంగా కేసులు పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు.

నెల రోజుల క్రితం జల్లి గ్రామంలో కేవలం క్వార్టర్ మందు కోసం జరిగిన చిన్నపాటి గొడవను అడ్డుపెట్టుకొని తనను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. గొడవ జరిగిన రోజు గానీ విచారణ జరిగిన రోజు గానీ ఊర్లో లేనని, బాధితులు పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపిన సమయంలోనూ నేను మండల పరిధిలో లేనని, కనీసం సంబంధం లేని నన్ను రాజకీయంగా తొక్కేయాలనే కుట్రతోనే ఈ కేసుల్లో ఇరికించారన్నారు. ఏసీపీ నిష్పక్షపాతంగా విచారణ జరిపి అక్రమ కేసు నుండి తన పేరును తొలగించాలని డిమాండ్ చేశారు.

# గూడూరును ప్రత్యేక నియోజకవర్గం చేయండి

## నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ మేరెడ్డి డిమాండ్



**ప్రజాపక్షం/గూడూరు;**గూడూరు ను ప్రత్యేక నియోజకవర్గం చేయాలని నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ మేరెడ్డి సురేందర్ డిమాండ్ చేశారు. శనివారం గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గూడూరు నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ మేరెడ్డి సురేందర్ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న డిలిమిటేషన్ బిల్లుపై స్పందిస్తూ ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లును స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు.గతంలో తాలుకా కేంద్రంగా పరిపాలన నిర్వహించిన గూడూరు ప్రాంతానికి చారిత్రక ప్రాధాన్యం ఉందని అన్ని రకాల అర్హతలు కలిగిన ఈప్రాంతాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఇది స్థానిక ప్రజల అభివృద్ధికి కీలకమని అన్నారు.ఈ డిమాండ్ సాధన కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు అన్ని రాజకీయ పార్టీలు ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు కుల సంఘాలు వివిధ వర్గాల ప్రజలను ఒకే వేదిక పైకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈనేపథ్యంలో ఏప్రిల్ 1న గూడూరులో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గూడూరు ప్రజల దీర్ఘకాలిక ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. ఈసమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తిస్వామి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ జలగం సంపత్‌రావు ఎంపీపిఐ నాయకులు సర్పంచ్ గుండెల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రలవద్ద విద్యార్థినిగా ఎస్ఐ అమూల్య

**ప్రజాపక్షం/టేకుమట్ల:** భూపాలపల్లి జిల్లా మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నా సందర్భంగా పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థినులను వేధిస్తున్న ఆకతాయిలను ఆట కట్టించేందుకు సాధారణ మహిళలాగా అక్కడ ఉన్న విద్యార్థినులతో కలిసి ఉండి ఆకతాయిలను పసిగట్టినట్లు ఎస్ఐ అమూల్య తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కడైనా బాలికలను ఈవ్‌టీజింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అమూల్య హెచ్చరించారు. అల్లర్లు చేసే యువకులపై నిఘా ఉంచడం జరుగుతుందని పరీక్ష కేంద్రలా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని అన్నారు.ఎస్ఐ అమూల్యను పరీక్ష కేంద్రల వద్ద విద్యార్థినుల తల్లి తండ్రులు అభినందించారు.

# అంగడివేలం...

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** తరిగొప్పుల గ్రామ పంచాయితికి సంబంధించిన తైబజారు అంగడివేలం 202627 సంవత్సరానికి బహిరంగ వేలం 30వ తేదీన సోమవారం నాడు స్థానిక గ్రామ పంచాయితి కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని గ్రామ పంచాయితి కార్యదర్శి భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంగడి వేలం పాట గ్రామ పంచాయితి ఆవరణలో సర్పంచ్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గలవారు ఈ వేలం పాటలో పాల్గొని తైబజార్ వేలం పాట దక్కించుకోవాలని కోరారు.

# అవుసుల తండాలో సిసిరోడ్డు నిర్మాణ పనులు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ముక్తుతండా గ్రామ పంచాయితి పరిధిలోని అవుసులతండాలో రూ.5 లక్షల నిధులు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ బానోతు లక్పతి నాయక్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జువారి జగన్, వాంకుడోత్ అశోక్ నాయక్, జువారి రమేష్, బానోతు రమేష్ నాయక్, బానోతు దుర్గా సింగ్, జువారి జగన్, లక్ష్మణ్ సింగ్, తదితరులు తండా వాసులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేసిన డిసిపి

**ప్రజాపక్షం/జనగామ:**జనగామలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం డిసిపి రాజమహేంద్రనాయక్ శనివారం విద్యార్థులకు భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేశారు. చిన్నారులతో అప్యాయంగాముచ్చటిస్తూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని, ఐఎఎస్, ఐపిఎస్ లక్ష్యంగా చదవాలని సూచించారు. పిల్లలకు చదువులపై ఆసక్తి పెంచడంతో పాటు వారిలో మనోధైర్యం కల్పించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. విద్యార్థులుగా మంచి భవిష్యత్తును నిర్ణయించుకునే బాధ్యత పిల్లలు ఉన్నప్పుడు సాధ్యం అవుతుందన్నారు.

# మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావును కలిసిన జనగామ నాయకులు

**ప్రజాపక్షం/జనగామ:**జనగామకు చెందిన బిఆర్ఎస్ నాయకులు శనివారం అసెంబ్లీ వద్ద మాజీ మంత్రి కల్వకుంట తారకరామారావు, తన్నీరు హరీష్‌రావుకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. హరీష్‌రావు, కేటీఆర్‌ను వేరువేరుగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు జనగామ నాయకులతో కలివిడిగా మాట్లాడారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బలంగా పనిచేస్తున్నారని, గ్రామ పంచాయతీ, మున్సిపాల్టీ ఎన్నికల్లో సమర్థవంతంగా పనిచేసి మెజార్టీ స్థానాల్లో బిఆర్ఎస్‌ను గెలిపించారన్నారు. కేటీఆర్, హరీష్‌రావును కలిసిన వారిలో పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు ఎండి గౌస్, సర్పంచ్‌లు సత్యం, సతీష్‌తో పాటు పలువురు ఉన్నారు.

# గ్రామపంచాయాతీ బిల్డింగ్ నిర్మాణంలో నాణ్యత లోపం

**ప్రజాపక్షం/టేకుమట్ల:** గ్రామపంచాయితీ బిల్డింగ్ నిర్మాణంలో నాణ్యత లోపం నిలువుటద్దంలా కంటికి స్పష్టంగా కనిపిస్తుందని గ్రామ సర్పంచ్ మ్యాకల లతరాజు తెలిపారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలోని బండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయితీ బిల్డింగ్ నిర్మాణంలో నాణ్యత లోపం సుస్పష్టంగా కనిపిస్తుందని గ్రామ సర్పంచ్ మ్యాకల లతరాజు ఆవేదన వ్యక్తం చేశారు.బిల్డింగ్ నిర్మాణంలో నాణ్యత లోపిస్తుందని పలుమార్లు గ్రామ కార్యదర్శికి,ఏఈకి తెలిపిన వారి పట్టింపు కరువైందని అన్నారు.బిల్డింగ్ నిర్మాణం పూర్తికాకుండానే పిల్లర్లో పగుళ్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.బిల్డింగ్ పోసినప్పటినుండి ఇప్పటివరకు నీరు పట్టడం లేదని వివరణ ఇచ్చారు.నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయితీ బిల్డింగ్ పలు కారణాల చేత ఎక్కువ కాలం నిలువదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని బిల్డింగ్ నిర్మాణంలో జరుగుతున్న అవకతవకలను సరిదిద్దాలని ,కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోని నూతన కాంట్రాక్టర్‌కు బదిలీ చేయాలని కోరారు.లేనిపక్షంలో దీనిపై గ్రామసర్పంచ్‌గా ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**బిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలని బిఆర్ఎస్ మండల నాయకులు పిలుపునిచ్చారు.శనివారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీల అమలులో ప్రజలను మోసం చేసిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు.రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.నాయకులు కార్యకర్తల్లో మనోధైర్యం నింపడానికి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్,నాయకులు పోత వెంకటస్వామి,కలికోట దేవేందర్,కూరతోట శ్రీహరి,శంషీర్ బేగ్,ఆన్నారి ప్రకాష్,జిడి గట్టయ్య,నర్సెన కృష్ణమూర్తి,అలీం ఖాన్,వెన్నపెల్లి మహేష్,రాకేష్,కడార్ల శంకర్,సాజిద్,అక్రమొద్దీన్,కుమార్,మంథని నియోజక వర్గ మహిళా ఇంచార్జి కేదారి గీతాబాయి, అరుణ,తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జనగామ:**టిబిఎన్ఆర్ కేస్ భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ వాల్ పోస్టర్‌ను శనివారం జనగామలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఏప్రిల్ 7న జనగామలో మహాసభ జరగనుండగా వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య, ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేరిపోతుల కుమార్, జిల్లా కన్వీనర్ తూడి అంజయ్య, కోకన్వీనర్ రామన్న మాట్లాడారు. మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బొట్ల ఇస్తారి, తిప్పారపు ఉప్పలయ్య, రొడ్డ రాజు, నరేష్, దారావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి మల్లికుదుర్ల గ్రామ అభివృద్ధికోసం ఉపాధిహామీ పథకం కింద రూ,10 లక్షల మంజూరు కాగా శనివారం సర్పంచ్ జకుల మౌనిక సంపత్ యాదవ్ సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. కార్యక్ర మంలో ఉపసర్పంచ్ కత్తి దయాకర్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం..

**ప్రజాపక్షం /నడికూడ:** నడికూడ మండలంలో చర్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా చర్లపల్లి 1,2, అంగన్వాడీ కేంద్రలలో పౌష్టికాహార వంటల పోటీలు తల్లులతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ రిఫైండ్ ఆయిల్ చక్కెర కలిగిన పదార్థాలు,ఉప్పు చాలా తక్కువగా తీసుకోవాలని పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం తీసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని పిల్లలకు ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలు మాత్రమే పెట్టాలని బిస్కెట్స్,చాక్లెట్స్,చిప్స్ లేస్ లాంటి ప్యాకెట్ ఫుడ్ పెట్టకూడదని తెలియజేశారు. ఏఎల్ఎంఎస్సి నూతన నంగా 11 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడాల శ్రీనివాస్ రెడ్డి,అంగన్వాడీ టీచర్స్ బీముడు లక్ష్మి ,నందిపాటి సంధ్యారాణి, శీలం సరిత రాణి,మంజుల ఆయమ్మలు,తల్లులు గర్భిణీలు,బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను వీడాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ న్యూ శాయంపేట్ జాగీర్ పోచంపల్లి ప్రాంతంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, వరంగల్ వెస్ట్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇనుగాల రాధిక ఆధ్వర్యంలో 4వ రోజు ప్రత్యేక శిబిరంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. బాల్యవివాహాలను అరికట్టాలి, మూఢనమ్మకాలను విడనాడాలి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సందేశాత్మక నాటికలను ప్రదర్శించారు. చదువు విలువను తెలిపే పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిపిఎస్ హెచ్ఎం ఉప్పలయ్య, సోనీ, శ్రీవిద్య, శ్వేత, పూర్ణిమ, పూజ శ్రీ పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై పనులు.. వన్ వే ఏర్పాటు



**ప్రజాపక్షం/దామెర:** మండల పరిధిలోని ఊరుగొండ –ఎన్ ఎస్ ఆర్ హోటల్ మధ్య శనివారం నుంచి వారం రోజుల పాటు రోడ్డు మరమ్మతులు చేపడుతున్నారని దామర ఎస్సై కొంకా అశోక్ తెలిపారు. రోడ్డు పనుల నేపథ్యంలో నేటి నుంచి వారం పాటు వన్వే అమలులో ఉంటుందని చెప్పారు. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఓవర్ చేయొద్దని దామెర ఎస్సై అశోక్ విజ్ఞప్తి చేసారు. నేటి నుంచి వారం రోజుల పాటు జాతీయ రహదారిపై నెమ్మదిగా వెళ్లాలని వాహనదారులకు సూచించారు. ఊరుగొండ మార్గంలో ప్రయాణించే వారు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని దామెర ఎస్సై కోరారు.

# సాంకేతిక విద్యకు చిరునామా.. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్

### ప్లాటినం జూబ్లీ వేడుకలు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తన స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్లాటినం జూబ్లీ వేడుకలను (2932026) ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. సాంకేతిక విద్యలో విశిష్ట గుర్తింపు పొందిన ఈ విద్యాసంస్థ, చిన్న స్థాయిలో ప్రారంభమై నేడు మహావృక్షంగా అభివృద్ధి చెంది వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచింది. ప్రారంభ దశలో నగరంలోని అజంజాహి మిల్లులోని ఒక షెడ్డులో కేవలం 120 మంది విద్యార్థులతో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులతో తరగతులు ప్రారంభమయ్యాయి. అనంతరం వరంగల్ లోని ఎన్ఐటీ (ఆర్ఈసీ) తరగతులు కూడా తొలినాళ్లలో ఇదే కళాశాలలో నిర్వహించబడటం విశేషం.ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల్లో ఉన్నత స్థానాలను అధిరోహించారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులుగా ఎదిగి కళాశాలకు కీర్తి తీసుకువచ్చారు. బీహెచ్ఈఎల్, ఎచ్ఏఎల్, జెన్కో, ఎన్పీడీసీసీఎల్, ఎచ్సీఎల్, డీఆరడీవో, ఇస్రో, ఐడీపీఎల్ వంటి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు.1995–96లో ఇసిఇ, కంప్యూటర్ కోర్సులు ప్రారంభించబడగా, తరువాత కేంద్ర ప్రభుత్వ సహకారంతో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు కూడా ప్రవేశపెట్టబడ్డాయి. ఎంసెట్, పాలిసెట్, ఐసెట్, ఈసెట్ వంటి ప్రవేశ పరీక్షల కౌన్సిలింగ్ ప్రక్రియలు కూడా ఇక్కడే నిర్వహించబడుతున్నాయి. అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం ఈ కళాశాలకు ఐఎస్వో గుర్తింపు లభించడం గర్వకారణం.120 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ ప్రస్తుతం 1620 మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచింది. ఈ నెల 29న కళాశాల ప్రాంగణంలో ప్లాటినం జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఇ . వి. శ్రీనివాస్‌రావు నేతృత్వంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు ప్రతిష్ఠాత్మక పూర్వ విద్యార్థులు పాల్గొననున్నారు. దొడ్డ ఆంజనేయులు (ఐఏఎస్), సంజయ్ ములుక (ఐఎఫ్ఎస్), చెన్నూరి రూపేష్ (ఐపీఎస్), ప్రేమ్ సాగర్ (ఐఎఫ్ఎస్) ధరిపెల్లి రమేష్ (డిప్యూటీ డీజిఎఫ్టి), విలాయత్ అలీ (డిప్యూటీ కలెక్టర్), నాగుర్ల వెంకటేశ్వర్లు, మండల శ్రీరాములు (రాజకీయవేత్తలు), పింగిళి రాజన్ (డీఆర్‌డీవో శాస్త్రవేత్త), రమేష్ (ఇస్రో శాస్త్రవేత్త), రామాచంద్రమౌళి (విశ్వకవి), ఎల్లయ్య (రిటైర్డ్ ఆర్జెడీ, సాంకేతిక విద్యాశాఖ) నాగేశ్వర్ రావు (రిటైర్డ్ జాయింట్ సెక్రెటరీ, సాంకేతిక విద్యాశాఖ) తదితర అన్ని రంగాలలో అత్యున్నత స్థాయి అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఇంజనీర్లు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఇ .వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ "ఈ కళాశాలలో చదవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇక్కడి పూర్వ విద్యార్థులందరూ దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. రూ.28 కోట్లతో నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు," అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ మాట్లాడుతూ "సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ కళాశాలకు ప్రిన్సిపల్‌గా ఉండటం గర్వకారణం. మేధావుల నిలయంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. " అని తెలిపారు.ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్ మాట్లాడుతూ "ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలను చరిత్రాత్మకంగా నిలిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ వరంగల్ :** వరంగల్ పట్టణం కేంద్రంలో కీర్తి నగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్ స్థానిక వైద్యాధికారి సయ్యద్ మహమ్మద్ హుస్సేనీ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ మహమ్మద్ హుస్సేనీ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో పిల్లల, స్త్రీల, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి , దంత వైద్యులు పాల్గొంటున్నారని వీరి ద్వారా ప్రజలకు ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చికిత్సలు అందిస్తారని, ప్రజలు ఇందులో పాల్గొని వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న 142మందికి వైద్య చికిత్సలు అందిచామని, 29 మందికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీవిద్య, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రియాంక మేధా, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ తేజశ్రీ, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ అర్చన, దంత వైద్య నిపుణులు డాక్టర్ సునీత, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ వంశీ కిషోర్ , సీఓ వైకుంతం, ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

## పోలీస్ రేంజ్ కార్యాలయ నూతన భవనం ప్రారంభించిన సిపి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ పోలీస్ రేంజ్ పరిపాలన కార్యాలయ భవనాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్లో ఏర్పాటు చేసిన నూతన వరంగల్ పోలీస్ రెంజ్ కార్యాలయంలో వరంగల్ రెంజ్ పోలీస్ అధికారులకు సంబందించిన శాఖ పరమైన పరిపాలన కార్యకలాపాలు ఈ భవనం నుండి కొనసాగనున్నాయి.ఈ నూతన కార్యాలయంను ప్రారంభిoచిన సిపికార్యాలయంలో సదుపాయాలను పరిశీలించా రు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారుల శాఖపరమైన సమస్యలపై రెంజ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, పరిపాలన పనితీరులో పారదర్శకంగా, బాధ్యతాయుతమైన పని తీరు ఉండాలని వరంగల్ సిపి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీసీపీలు దార కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, రేంజ్ కార్యాలయం సూపరింటెండెంట్ యుగేందర్, ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహా రావు, సురేంద్రతో పాటు ఆర్. ఐలు, ఇన్స్పెక్టర్లు ఇతర రెంజ్ కార్యాలయ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కంప్యూటర్ ల్యాబ్, ఆర్వో ప్లాంట్ ప్రారంభం




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ మండలంలోని జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం యూత్ ఫర్ సేవా అమెరికన్ టెలిఫోన్ అండ్ టెలిగ్రాఫిక్ కార్పొరేట్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను, ఆర్వో నీటి ప్లాంటును శనివారం ఏటి,టీ కార్పొరేట్ సంస్థ హెడ్ రాఘవ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడారి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏటి,టి సంస్థ హెడ్ రాఘవ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించేందుకు కంప్యూటర్ ల్యాబ్ ఎంతో దోహదపడుతుందన్నారు. అలాగే స్వచ్ఛమైన తాగునీరు పేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ఆర్ వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు కొడాలి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం ముందుకు వచ్చిన ఏటి,టి సంస్థకు, యూత్ ఫర్ సేవా ప్రతినిధు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏటి అండ్ టి సంస్థ ప్రతినిధులతో పాటు యూత్ ఫర్ సేవా సలహాదారులు ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ రమ , యూత్ ఫర్ సేవా హనుమకొండ ప్రతినిధి రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

### నేరుగా లబ్ధిదారల ఇంటికి వెళ్లి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలో ఏనుమాముల , బాలాజీ నగర్, ఎస్ఆర్ నగర్, ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2, గ్రామాలలోని ముఖ్యమంత్రి సహాయనిధి 5 మంది లబ్ధిదారులకు సుమారు 1 లక్ష 60వేల రూపాయలు విలువ గల చెక్కలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు నేరుగా వారి ఇంటి వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 14వ డివిజన్ నాయకులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు ప్రజల పక్షపాతిగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గొప్ప ఆర్థిక భరోసా కల్పిస్తోందని అన్నారు. అత్యవసర సమయంలో ఈ సహాయం పేదల జీవితాల్లో కొత్త ఆశలను నింపుతోందని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పేద ప్రజల సమస్యలను స్వయంగా గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు ఎల్ఓసీ కాపీలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు సకాలంలో అందజేస్తూ నిజమైన ప్రజా ప్రతినిధిగా, పెద్దన్నలా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు గారి సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్,డివిజన్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం శివపటేల్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు సౌరం చిన్నయ్య, బాలాజీ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కడెం కుమార్, ఎన్టీఆర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, ఎస్ఆర్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్, సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు త్రికోవెల శ్రీను, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పత్రి రాజేష్, డివిజన్ నాయకులు పస్తం కల్నాయక్, నర్సింగోజు నరేంద్ర చారి, మోటం సురేష్, పురాణం రవి, గంధం సారంగపాణి, రవి తో పాటు పాల్గొన్నారు.

## గట్టుమల్లికార్జునస్వామి దేవాలయ హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామ శివారులోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయ హుండీని శనివారం దేవాదాయ ధర్మాదాయశాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో లెక్కించగా రూ,8,064,436 వచ్చాయని శ్రీ గట్టుమల్లికార్జున స్వామి ఆలయ కార్యనిర్వాహ ణ అధికారి అద్దంకి నాగేశ్వర్ తెలిపారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 28. 02.2026 నుండి 27.03.2026 వరకు 27 రోజులకు గాను వివిధ ఆర్జితసేవా టికెట్ల ఆదాయం రూ.6,55,289 లు భక్తుల ద్వారా వచ్చిన హుండీ ,ఆదాయం రూ,1,51,147 ఆదాయం వచ్చిందని మొత్తం రూ .8,06,436,వచ్చాయని తెలుపుతూ శ్రీగ ట్టుమల్లి కార్జునస్వామీ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు సమర్పించుకోవడం జరుగుతోందని రాబోయే రోజులలో మల్లి కార్జునస్వామి దేవాలయం అభివృద్ధిచెందే అవకాశం ఉంది కనుక భక్తులు అధిక సంఖ్యలో హాజరై మల్లికార్జునస్వామిని దర్శించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి అనిల్ కుమార్ ,ఇఒ అద్దంకి నాగేశ్వర్ రావు,ఆలయ అర్చకులు మహేష్ శర్మ, నాగరాజు,ఒగ్గుపూజారులు, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవాసమితి సభ్యులు,ఉత్సవకమిటీ చైర్మన్ పల్లె నిరంజన్ రెడ్డి,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తరగతులు చట్టవిరుద్ధం

ప్రజాపక్షం/నెక్కొండ:రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలకు విరుద్ధంగా కొన్ని ప్రయివేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులపై విద్యాశాఖ అధికారులు కఠినంగా స్పందిస్తున్నారు. తొమ్మిదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను పదవ తరగతికి సిద్ధం చేస్తామనే పేరుతో ముందస్తు క్లాసులు నిర్వహించడం పూర్తిగా చట్ట విరుద్ధమని ఎంఈఓ రవి నాయక్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న ఒంటిపూట బడి విధానాన్ని పట్టించుకోకుండా, విద్యార్థులపై అదనపు భారం మోపేలా ప్రత్యేక తరగతులు నిర్వహించడం అనేది నిబంధనలకు విరుద్ధమని ఆయన తెలిపారు. విద్యార్థుల విశ్రాంతి, మానసిక ఆరోగ్యం దృష్ట్యా ఈ విధమైన ముందస్తు బోధనలను ప్రభుత్వం అనుమతించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నెక్కొండ మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రయివేట్ పాఠశాల యాజమాన్యాలు తక్షణమే ప్రత్యేక తరగతులను నిలిపివేయాలని ఎంఈఓ హెచ్చరించారు. ఆదేశాలను విస్మరించి కొనసాగించిన పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని అధికార యంత్రాంగం స్పష్టం చేస్తోంది.

## చిన్నారి బానోతు స్నితికకు నివాళులు

ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండల పత్తిపాక తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు గోపి మనవరాలు చిన్నారి బానోతు స్నితిక అనారోగ్యంతో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ సందర్భంగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, చిన్నారి స్నితిక మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్ చౌహాన్, నర్సంపేట న్యాయస్థాన ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకుడు బోడ శ్రీకాంత్, నెక్కొండ తండా సర్పంచ్ బానోతు రవి, ప్రవీణ్, ఉసిల్లపాటి రాజు, బొల్లబోయిన రమేష్, సురేష్, విజయ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో చేయూత

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:మన సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో 169వ సేవా కార్యక్రమం శనివారం నిర్వహించారు. వరంగల్ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన వెల్దండి నాగరాణి(వికలాంగురాలు) తల్లిదండ్రులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి దాతలు సహాయంతో పెళ్ళి చేసుకుంటున్న వారికి మన సనాతన హిందూ సేవా సమితి తరుపున పెళ్ళికి కావాల్సిన బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, గ్రూప్ సభ్యులు బడుగు రాము, గంగిడి ధర్మారెడ్డి, బైరిశెట్టి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార ఆర్బాటమే తప్ప వినియోగదారులకు తగ్గింది ఏమీ లేదు

### బికెఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

ప్రజాపక్షం/ వరంగల్ : పెట్రోలు, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం తగ్గింపుపై చేసిన ప్రకటనలతో చమురు కంపెనీలకే తప్ప, వినియోగదారులకు ఏమి ప్రయోజనం చేకూరలేదని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నాడు కేంద్ర ప్రభుత్వం లీటర్ పెట్రోల్ పై సుంకాన్ని రూ. 13 నుంచి రూ.3 కు అంటే పది రూపాయలు తగ్గించి, లీటర్ డీజిల్ పై రూ.10 సుంకాన్ని రద్దు చేసి ఈ తగ్గింపు తక్షణమే అమలులోకి వస్తుందని ఆర్భాటంగా ప్రకటించడంతో ఇది వాహనదారులకు లాభం చేకూరుతుందని భావిస్తే నిరాశే ఎదురైందన్నారు. ప్రభుత్వం తగ్గించింది వాస్తవానికి ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం మాత్రమేనన్నారు. కేవలం చమురు కంపెనీలకు లబ్ధి చేకూర్చడం కోసమే ప్రభుత్వం సుంకాలను తగ్గించిందని, దీనితో ప్రజలకు ఎలాంటి ఉపశమనం లభించలేదన్నారు. రష్యా నుండి తక్కువ ధరకు ముడి చమురు కొనుగోలు చేసిన వినియోగదారులకు ఎలాంటి ఉపశమనం కలుగలేదన్నారు. గత ఏడాది ఏప్రిల్ లో లీటర్ పెట్రోల్ పై రూ. 13, డీజిల్ పై రూ. 3చొప్పున ఎక్సైజ్ సుంకం విధించి ప్రజలపై పెను భారాన్ని మోపడం జరిగిందన్నారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా వార్ తో కేంద్ర ప్రభుత్వ ప్రకటనలతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. వంట గ్యాసు ధరలు పెరిగి, కొరత ఏర్పడి ప్రజలు బాధలు పడుతున్నారన్నారు. మోదీ పాలనలో పెట్రోల్, డీజిల్ పై ఇరవై ఒక్కసార్లు ఎక్సైజ్ సుంకాన్ని సవరించడం, అందులో 12 సార్లు భారీగా పెంచడం మహా దారుణంగా ఉందన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో అంతర్జాతీయంగా ఒక బ్యారెల్ పెట్రోల్ ధర వంద రూపాయలు ఉంటే ఆనాటి ప్రభుత్వం రూ.60 కే లీటర్ పెట్రోల్ అందించిందన్నారు. కానీ ఈనాటి ప్రభుత్వం అంతర్జాతీయంగా ధరలు తగ్గిన రోజుల్లో కూడా ఇక్కడ తగ్గించకుండా అడ్డగోలుగా భారీ సుంకాలు పెంచి సామాన్య ప్రజలపై లక్షలాది కోట్ల రూపాయల బారాలను మోపడం జరిగిందన్నారు. ఈ విధానాలతో కార్పొరేట్ శక్తులకే లాభం జరిగిందని, ప్రజలు తీవ్రంగా నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, చమురు కంపెనీలకు దోచిపెట్టే విధానాలను మానుకొని సామాన్య ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాలన సాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సోలార్‌పై అపోహలు నమ్మొద్దు

ప్రజాపక్షం/నెక్కొండ:సోలార్ విద్యుత్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను విడిచిపెట్టి, నిజాలను తెలుసుకొని వినియోగం పెంచుకోవాలని సోలార్ విభాగం వరంగల్ మానుకోట ములుగు జిల్లాల మేనేజర్(టిజిఆర్ఈడిసిఈ) ఉన్నతాధికారి గంధం రాజేందర్ సూచించారు. విలేకరులతో మాట్లాడిన ఆయన సోలార్ వ్యవస్థపై ప్రజల్లో ఇంకా అవగాహన లోపం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం లేదా చలికాలంలో సోలార్ ప్యానెల్స్ పనిచేయవని అనుకోవడం పూర్తిగా తప్పు అన్నారు. సూర్యకాంతి ఉన్నంత వరకు ప్యానెల్స్ విద్యుత్ ఉత్పత్తి చేస్తాయి, మబ్బులు ఉన్న కొంత మేర విద్యుత్ వస్తుందని వివరించారు. సోలార్ సిస్టమ్ ఖరీదైనదనే భావన కూడా సరైంది కాదని, ప్రారంభంలో కొంత పెట్టుబడి పెట్టినా 3 నుండి 5 సంవత్సరాల్లో నే ఆ మొత్తం తిరిగి వస్తుందని, ఆ తర్వాత 20 సంవత్సరాలకు పైగా ఉచితంగా విద్యుత్ వినియోగించుకోవచ్చని చెప్పారు. ఇక సోలార్ ప్యానెల్స్‌కు ఎక్కువ మెయింటెనెన్స్ అవసరం లేదని, నెలకు ఒకటి రెండు సార్లు శుభ్రం చేస్తే సరిపోతుందని తెలిపారు. రాత్రి సమయంలో సోలార్ పనిచేయదు అనే అపోహ ఉంది. కానీ బ్యాటరీలలో నిల్వ చేసిన విద్యుత్‌ను రాత్రి ఉపయోగించుకోవచ్చు లేదా అవసరమైతే గ్రిడ్ విద్యుత్ వాడుకోవచ్చునని ఆయన స్పష్టం చేశారు. చిన్న ఇళ్లకు సోలార్ ఉపయోగం లేదనే అభిప్రాయాన్ని కూడా ఆయన ఖండిస్తూ 1కెడబ్ల్యూ, 2కెడబ్ల్యూ వంటి చిన్న సిస్టమ్ కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం సబ్సిడీలు కూడా అందుబాటులో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. చివరగా ఇంటి విద్యుత్ వినియోగాన్ని బట్టి సరైన సామర్థ్యం గల సిస్టం ఎంచుకోవాలని, నమ్మకమైన సంస్థల ద్వారా ఇన్స్టాలేషన్ చేయించుకోవాలని, బిఐఎస్/ఐఎస్ఐ ప్రమాణాలు ఉన్న ప్యానెల్స్‌ను మాత్రమే ఉపయోగించుకోవాలని గంధం రాజేందర్ సూచించారు.

## మార్చి 30న లేబర్ కోడ్స్ ప్రతుల దగ్ధం



ప్రజాపక్షం/ నర్సంపేట : కార్మికుల హక్కులను కాలరాస్తున్న లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి రాజు అన్నారు. కేంద్రంలోని మోడీ ప్ర భుత్వం పెట్టుబడిదారులకు అనుకూల లేబర్ కోడ్స్ అ మలు నిలిపివేయాలని మార్చి 30న లేబర్ కోడ్స్ ప్రతుల ద గ్ధం జయప్రదం చేయాలనికోరుతూ నర్సంపేట డివిజన్ కేంద్రంలో మార్చి30 ప్రోగ్రాం పోస్టర్ ను విడుదల చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 45 కోట్ల మంది కార్మికుల హక్కులను కాలరాస్తున్న లేబర్ కో డ్స్ అమలులో నిలిపివేయాలని, కార్మిక వర్గం రైతాంగం ప్రజానీకం తీవ్ర నిరసన వ్యక్తం చేసిన అమలకు పూనుకోవ టం సరికాదన్నారు. కార్పొరేట్ గుత్త పెట్టుబడిదారులకు అ నుకూలంగా కార్మికులను యదేచ్చగా దోచుకోవటానికి మోదీప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుంచి అమలకు పునుకుంటుందన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు వేతనాలు పెంచకపోతే సమ్మె చేసే హక్కు అక్రమ తొలగింపులకు వ్యతిరేకంగా మాట్లాడే హక్కును కోల్పోతున్నారన్నా రు. ఇది రాజ్యాంగ వ్యతిరేకమని గతంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను ఇది పూర్తిగా కాలరాస్తున్నాయన్నారు. ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచుతూ మహిళలు రాత్రి వేళల్లో కూడా ప్రమాదకరమైన ఫ్యాక్టరీలలో పనిచేయటానికి అనుమతినిస్తున్న, ఈ లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లేబర్ కోడ్స్ అమలు చేయమని తీర్మానం చేయాలని రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం ప్రారంభోత్సవం

ప్రజాపక్షం/లింగాలఘణపురం:మండలంలోని వెల్దుట్ల గ్రామంలోని గల ఆర్టీసీ కాలనీలో నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం ప్రారంభోత్సవ సందర్భంగా, నూతన ఆలయ నిర్మాణ పనులకు మాజీ జెడ్పిటిసి గుడి వంశీయ రెడ్డి, 20 వేల రూపాయలు, విరాళం ప్రకటించగా, శనివారం, కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు, నెల్లుట్ల గ్రామ సర్పంచ్, నర్సింగ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బత్తిని అశోక్ కుమార్ గౌడ్, కాలనీ వాసులకు, నగదు రూపాయలను అందజేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో పనిచేసే వారికి, గొప్ప గుర్తింపు వస్తుందని, గుడి వంశీధర్ రెడ్డిని, ఆ దేవుడు నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని ఆ దేవుని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్



దామెర కావ్య ప్రభాకర్, వార్డ్ మెంబర్స్ తాండ్ర భారత్ పిఏసిఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, మోటే వీరస్వామి, కొర్రముల రమేష్, నర్సింగ రమేష్, జగ్గం ఆనంద్, చిట్ల తిరుమల్ రెడ్డి, కొత్తకొండ గంగాధర్, ఎడ్ల వేణు, సుధాకర్, సామ వీరారెడ్డి, రవీందర్, బాల్ ని శ్రీరంగ చిట్ల నాగేందర్ దూడల రామ నర్సయ్య, గుర్రం వెంకటయ్య, ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అలంఖానిపేటలో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామంలో అభివృద్ధి పనులు ఊపందుకుంటున్నాయి. గ్రామంలోని 2వ వార్డులో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మధు, ఉప సర్పంచ్ మాదాసు వెంకన్న, వార్డు సభ్యులు చీకటి వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, కోలా రజిత నరేష్, ఇడంపాక లక్ష్మి , మంకాల లలిత పాల్గొన్నారు. అలాగే నెక్కొండ మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఇడంపాక ప్రకాశం, మాజీ సర్పంచ్ ఎడ్ల కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి మాదాసు పద్మ రామ్మూర్తి, రామాలయ కమిటీ వైస్ చైర్మన్ చీకటి సుమన్, యూత్ అధ్యక్షుడు కొమ్ము దయాకర్, తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో మౌళిక వసతుల అభివృద్ధికి చేపడుతున్న ఈ పనులు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ

ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు మాదన్నపేటలో మహిళలకు ఇందిరమ్మ చీరలను నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, స్థానిక వార్డు కౌన్సిలర్ కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్ లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు వంటి పథకాలతో పాటు ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్‌ను స్వయం సహాయక సంఘ సభ్యులు, 1వ వార్డు మహిళలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనీషా ప్రకాష్, వేల్పుల శ్రీలత, సిఏ దూడేల శ్రీను, బండి స్వరూప, విఓ అధ్యక్షురాలు అలం అరుణ, ములుగూరి మమత, మున్సిపల్ అధికారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, ఒకటవ వార్డు మహిళలు పాల్గొన్నారు.

## వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో పాము కలకలం...

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని జిహెచ్ఎంసి కౌన్సిల్ హాల్ పక్కన ఉన్న బాత్రూంలోకి అనూహ్యంగా పాము ప్రవేశించి కలకలం రేపింది. బాత్రూంలో పామును చూసి భయభ్రాంతులకు గురైన ఉద్యోగులు, వెంటనే మున్సిపాలిటీ ఓ ఉద్యోగి అప్రమత్తమై తక్షణమే స్నేక్ క్యాచర్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పాములు పట్టే వ్యక్తి అత్యంత చాకచక్యంగా పాములు పట్టుకొని సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీనితో కార్యాలయ సిబ్బంది సందర్శకులు ఊపిరి పీల్చుకొని ఆఫీస్ ఉద్యోగి శ్రీకాంత్‌ను అభినందించారు. ఎవ్వరికి ఎటువంటి ప్రాణ హాని జరగలేదు. కానీ మున్ముందు ఇటువంటివి జరగకుండా చూడాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని ప్రజలు కోరుతున్నారు.

## పోలీసు స్టేషన్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం..

ప్రజాపక్షం/నర్సింహులపేట:మండలంలోని స్థానిక పోలీసు స్టేషన్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ఎస్సై మాలోతు సురేష్ శనివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు.అరైవ్ అలైవ్ మరియు డ్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రైవర్లు,ఆటో డ్రైవర్లకు సాయిసిరి ఆప్టికల్,శరత్ మాక్స్ విజన్ ఐకేర్ హన్మకొండ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు స్పష్టంగా ఉండటం అత్యంత కీలకమని,చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు.ఈ శిబిరంలో మొత్తం 130మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా15 మందికి ఉచిత కంటి అద్దాలు అందించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో కంటి చూపు ముఖ్యమని వైద్యులు,పోలీసులు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. డాక్టర్లు ఎనగందుల సంతోష్,కాగు నవీన్,జీవన్,మహేందర్,రాజు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**గ్రామంలోని సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని గ్యాస్ గోదాం వద్దగల నల్లా లీకేజీని పరిశీలించి సమస్యను పరిష్కరించారు.అనంతరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకుల అభ్యర్థన మేరకు నిరుపయోగంగా ఉన్న ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.దళిత వర్గాల సామాజిక సాంస్కృతిక అవసరాల కోసం నిర్మించిన అంబేద్కర్ భవనం మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తేవడానికి కృషి చేస్తామని అన్నారు.పేద వర్గాల అభ్యున్నతికి తమ పాలక వర్గం కట్టుబడి ఉందని గ్రామంలో ఎలాంటి ఇబ్బందుల ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గద్దం స్వామి,చీర్ల వంచ చంద్రశేఖర్,మహ్మద్ బిన్ అలి,దళిత నాయకులు లింగాల రామయ్య,మెరుదు లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ కమ్యూనిటీ హాల్, గ్రంథాలయంకు స్థలం కేటాయించండి

**ప్రజాపక్షం/మంగపేట:**మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న సర్వేనెం 20లో గల 10 గుంటల ప్రభుత్వ స్థలంలో ఆదివాసి కమ్యూనిటి హాల్ గ్రంథాలయ కార్యాలయం నిర్మించుటకు స్థలం కేటాయించాలి అని తుడుం దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి పోడెం బాబు రాష్ట్ర ఆదివాసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు కబ్బాక లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు శనివారం మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ కు వినతిపత్రం అందజేశారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చాద మల్లయ్య, మాజీ ఎంపిటిసి కొమురం సారయ్య నాయకులు కొమురం బాలన్న యూత్ నాయకులు బాడిశా ఆదినారాయణ, పోడెం నగేశ్ సుధాకర్, లక్ష్మీపతి మోడెం సత్యం, సతీష్ స్వామి, నరేంద్ర రాంబాబు లు పాల్గొన్నారు.

## రాజీమార్గంలో ఇరు వర్గాలు కేసులు పరిష్కరించుకోవాలి


### జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**నైతిక విలువలు పాటించి రాజీ మార్గంలో వివాదాలను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్పర్సన్ సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయలోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సోదరా భావంతో కలిసి మెలిసి జీవించినప్పుడు వివాదాలు తలెత్తవని, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికి పోలీస్ స్టేషన్లు కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని, మనశ్శాంతిని, డబ్బుని, సమయాన్ని కోల్పోవలసి వస్తుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో కేసుల్లోని ఇరువర్గాల వారి అంగీకారంతో కేసులను కొట్టివేయడం జరుగుతుందని ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలని జడ్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్, గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, డి.ఎస్.పి సూర్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పుప్పాల శ్రీనివాస్, కంప అక్షయ, సీఐ నరేష్ కుమార్, సీఐ పెద్దన కుమార్, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

## నెల్లుట్ల పెద్ద చెరువులో పూడిక పనులు

### నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని గల పెద్ద చెరువులోని మురుకు నీరు తొలగించి, పూడిక పనులను నిర్వహించాలని, నెల్లుట్ల గ్రామ సర్పంచ్, నర్సింగ రామకృష్ణ అన్నారు. జనగామ జిల్లా నీటి పారుదల శాఖ డిఈ రవికుమార్ కు గ్రామపంచాయతీ తీర్మాన పత్రాన్ని వారు అందజేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ, నెల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువులోకి, జనగామ పట్టణంలోని, డ్రైనేజీ నీరు రావడం వలన, చెరువులోని త్రాగునీరు కలుషితమై, గ్రామంలోని ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని వారు అన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల, ప్రజలకు చర్మ వ్యాధులు, వచ్చే అవకాశం ఉందని వారు కోరారు. జనగామ నుండి వచ్చే డ్రైనేజీ వాటర్, నిలిపివేసి, గోదావరి జలాలు, చెరువులో నుంచి, గ్రామ ప్రజలకు తాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ చెరువులో మురికి నీటిలో, చేపలను పెంచే అవకాశం లేదని, పెంచిన మురికి నీటిలో చేపలు మృతి చెందుతున్నాయని, ఈ చేపలు తిన్న ప్రజలు అనారోగ్య పాలయితున్నారని వారు విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు, స్పందించి త్వరగా పనులను చేపట్టాలని వారు అన్నారు.

## ప్రయాణికులకు హెల్మెట్లు తప్పనిసరి

### హెల్మెట్లను పంపిణీ చేసిన పోలీస్ అధికారులు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రయాణ సమయంలో ప్రమాదాల నుంచి బయటపడేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్లు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని అతిథి గృహం ప్రాంగణంలో సర్పంచ్ అల్వాల నర్సింగరావు అధ్యక్షతన అవగాహన సదస్సు వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణ సమయంలో సెల్ఫోన్లకంటే ముందుగా హెల్మెట్ పెట్టుకోవడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలన్నారు. అనంతరం సర్పంచ్ నరసింగరావు సహకారంతో 100 మందికి హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ అబ్బయ్య, ఎస్ఐ ఎస్కే హమీద్, పోలీసులు, గ్రామస్థులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలను అడ్డం పెట్టుకొని బెదిరింపులు వసూళ్లు

### బాసారికాని హరికృష్ణ



**ప్రజాపక్షం/మంగపేట :**తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ డివిజన్ అధ్యక్షులు బాసారికాని హరికృష్ణ హాజరైన మాట్లాడుతూ, మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ నాయకులు గొప్ప వీరయ్య అనే వ్యక్తి పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ప్రభుత్వం నుండి నెల నెల జీతాలు తీసుకుంటూ, విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా పేద విద్యార్థులకు మోసం చేస్తూ, ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయకుండా, గిరిజన చట్టాల పేరుతో, గిరిజనేతరులను భయ బ్రాంతులకు గురిచేస్తూ, గిరిజనులు, గిరిజనేతరులు అన్నదమ్ములవలే కలిసి ఉంటుంటే,అమాయక గిరిజనులను, గిరిజనేతరుల మీదికి ఎగదోస్తూ ప్రశాంతంగా ఉన్న మంగపేట మండలాన్ని గిరిజన, గిరిజనేతరుల మధ్య వైషమ్యాలను సృష్టిస్తున్నాడు మండల అభివృద్ధికి అడ్డుపడుతూ పేద దళితులు బడుగు,బలహీన వర్గాల వారు, మైనార్టీలు కష్టపడి సంపాదించుకున్న, ఇండ్లు, ఇళ్ల స్థలాలను గిరిజన చట్టాల పేరుతో గొడవలు సృష్టిస్తూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడు. ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే, అధికారులను గిరిజన చట్టాల పేరుతో బెదిరిస్తూ ఆక్రమిస్తూ ప్రభుత్వ స్థలాలలో కంచె ఏర్పాటు చేస్తున్నాడు. మండల కేంద్రంలో బస్టాండ్ ప్రక్కన గొప్ప వీరయ్య ఆక్రమించుకున్న స్థలాన్ని ప్రభుత్వ లైబ్రరీ కి కేటాయించాలి పేద గిరిజనులకు ఎటువంటి ఇంటిస్థలాలు గాని న్యాయం గాని చేయకుండా తను మాత్రం ఇసుక దందాలు, అక్రమ వసూళ్లు చేస్తూ కోట్లకు పడగలు ఎత్తుతున్నాడు. తన స్వార్థ ప్రయోజనాల కోసం గిరిజన చట్టాలను వాడుకుంటున్నాడు ఇతని ఆగడాలకు ఇంటి స్థలాల, ఇండ్లు కట్టుకునే బాధితులు లబోదిబో అంటున్నారు. గొప్ప వీరయ్యను ఇక్కడ నుండి పంపించి మంగపేట మండల ప్రజలను కాపాడాలని, ప్రభుత్వ అధికారులను, రాజకీయ నాయకులను కోరడం జరుగుతుంది లేని యెడల ప్రజలే తగిన బుద్ది చెపుతారని ములుగు జిల్లా అంబేద్కర్ సంఘం తరుపున హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రయ్య, మండల నాయకులు దాసరి ఎల్లన్న బోడ బొర్రయ్య, జాడి సాంబశివరావు, బుర్సుల సతీష్, గోమాసు లక్ష్మీ నారాయణ, కమలాపురం గ్రామం అధ్యక్షులు దాసరి బుజ్జి, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ శివయ్య, దుర్గం బిక్షపతి పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే వ్యవసాయంపై అవగాహన అవసరం

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**విద్యార్థి దశ నుంచే వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు.శనివారం మండల కేంద్రంలోని హైస్కూల్లో వ్యవసాయ సాగు పద్ధతులు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న స్కీములపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.పంటలు ఎలా పండుతాయి,వాటిని రైతులు ఏవిధంగా పండిస్తారు,ఆహారం ఎలా వస్తుంది ,సేంద్రియ సాగు,ప్రకృతి వ్యవసాయం అనేదానిని విద్యార్థులకు వివరించారు.అలాగే పంటబీమా,రైతు భరోసా,పీఎం కిసాన్,వంటి ప్రభుత్వ పథకాలు,వ్యవసాయ సబ్సిడీ పరికరాలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను విద్యార్థులకు తెలిపారు..నాణ్యమైనా విత్తనాల వినియోగం సరైన పురుగుల మందుల వాడకం గురించి చెబుతూ భవిష్యత్‌లో యవత వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు.

## గొర్ల వేడులో అగ్ని ప్రమాదం.. రెండు గుడిసెలు దగ్ధం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి మండలం గొర్లవీడు తండాలో జరిగిన అగ్ని ప్రమాదం రెండు కుటుంబా లను నిరాశ్రయులుగా మిగిల్చింది. భూక్యా పుల్లమ్మ దసురు, భూక్యా సునీత రాజుల ఇల్లు గ్యాస్ లీకేజీతో క్షణాల్లో అగ్నికి ఆహుతయ్యాయి. ఉదయం వేళలో వ్యవసాయ పనుల కోసం వెళ్లగా ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో ఇంట్లో ఉన్న పిల్లలు భయంతో బయటకు పరుగులు తీశారు. ప్రాణాలు దక్కించుకున్నా, కళ్లముందే గుడిసెలు దగ్ధమవుతుండటం వారిని కంటతడి పెట్టించింది.భూక్యా రాజుకు చెందిన గుడిసెలో ఉన్న రూ.50 వేలు నగదు, ట్రాక్టర్ పత్రాలు, భూమి డాక్యుమెంట్లు, ఇంటి సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. భూక్యా శ్రీను గుడిసెలో ఉన్న రూ.1 లక్ష నగదు, భూమి పత్రాలు, గృహోపకరణాలు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. అప్పటికే గుడిసెలు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు నష్టాన్ని అంచనా వేస్తున్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు. అగ్ని ప్రమాదంతో అన్నీ కోల్పోయిన ఆ కుటుంబాలు ఇప్పుడు ప్రభుత్వం, దాతల సహాయానికై ఎదురు చూస్తున్నారు.

## టిబిఎన్ఆర్‌కెస్ మహాసభ పోస్కర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** టిబిఎన్ఆర్కెస్‌భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రన్న పిలుపు మేరకు ఏప్రిల్ 7వ తేదీన జిల్లాలో జరుగబోయే మహాసభ వాల్‌పోస్టర్‌ను శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించడం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, ఆటో యూనియన్ జేసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేరిపోతుల కుమార్ హాజరై మాట్లాడుతూ వచ్చే నెల 7న జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య, రామన్న, రాజు, బిక్షపతి, లక్ష్మయ్య, నిర్మల, సత్యం, రాంనర్సయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న అంగడి వేలం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** గ్రామ పంచాయితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించబడే అంగడి రహదారి (మేకల గొర్రెలు), తైబజారు (గంపచీటి) వేలాలు 202627 సంవత్సరానికి గాను ఈ నెల 30న గ్రామ పంచాయితి కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున టెండర్లలో పాల్గొనే ఆశావహులు వేలం పాట, టెండర్‌లో పాల్గొనాలని కోరారు.

## సంత ప్రారంభోత్సవం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కోలుకొండ గ్రామ పంచాయితి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం సంత నిర్వహించుటకు గ్రామ పంచాయతి, గ్రామ సభ సమావేశం ద్వారా తీర్మానం చేయడం జరిగిందని కోలుకొండ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున సంతలో కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు, దినుసులు, మేకలు, గొర్రెలు, ఇతర వస్తువులు విక్రయించడానికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశం కోలుకొండ గ్రామం, పరిసర గ్రామాల రైతులు, చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నర్సాపూర్ మున్సిపల్ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి

## సమస్యలు లేని నర్సాపూర్‌గా తీర్చిదిద్దాలి
## మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మీరాజు యాదవ్



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ పాలక వర్గం సభ్యులందరూ కలిసికట్టుగా కృషి చేసి సమస్యలు లేని నర్సాపూర్ పట్టణంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ చైర్ పర్సన్ మాచునూరి లక్ష్మి రాజు యాదవ్ అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాచునూరి లక్ష్మి రాజు యాదవ్ అధ్యక్షతన పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోభాగంగా మున్సిపల్ కార్యాలయ నిర్వహణ, వివిధ అభివృద్ధి పనులపై పాలకవర్గం సభ్యులు చర్చించి సభ్యులందరి ఆమోదంతో పలు తీర్మానాలు చేశారు. అనంతరం మెదక్ జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, సూచనల మేరకు మున్సిపల్ 2026–27 ఆర్థిక సంవత్సరమునకు అంచనాల వార్షిక బడ్జెట్, 2025–26 ఆర్థిక సంవత్సరంనకు సవరించిన బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ యొక్క పూర్తి ఆదాయ వ్యయాల పద్దుల వారిగా గణాంక అధికారి ఆర్.సంతోషి రాణి చదివి వినిపించగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదిస్తూ తీర్మానించారు. ఈ బడ్జెట్లో రూపొందించిన ఆదాయ వ్యయాల వివరాలు 2026–27 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన మొత్తం ఆదాయం సాధారణ నిధుల గ్రాంట్లు కలుపుకొని రూ.1936.95 లక్షలు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన మొత్తం సాధారణ వ్యయం గ్రాంట్లు రూ.1931.75 లక్షలు కాగా2026–27 సంవత్సరానికి అంచనా వేసిన మున్సిపల్ సాధారణ ఆదాయము రూ.905.95 లక్షలు 2026–27 సంవత్సరానికి అంచనా వేసిన మున్సిపల్ సాధారణ వ్యయము రూ.900.45 లక్షలు 2026–27 సంవత్సరానికి అంచనా వేసిన ఆదాయం గ్రాంట్ల ద్వారా రూ. 1021.00 లక్షలు. 2026–27 సంవత్సరానికి అంచనా వేసిన వ్యయము గ్రాంట్ల ద్వారా రూ. 969.00 లక్షలు 2026–27 సంవత్సరానికి గాను 10 గ్రీన్ బడ్జెట్ కొరకు కేటాయించిన సాధారణ నిధులు రూ. 142.90 లక్షలు అయితే2026–27 ఆర్థిక సంవత్సరపు మిగులు బడ్జెట్ రూ. 26.51 లక్షల తోపాటు పట్టణంలో అత్యవసర పనులకు అభివృద్ధి పనులకు అందరి కౌన్సిల్ సభ్యుల ఆమోదం మేరకు బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. ఈ సమావేశములో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, పాలకవర్గ సభ్యులు ఎం నర్సమ్మ, అంతారం సుధీర్ గౌడ్, అఫ్రీన్, మహమ్మద్ జరీనా బేగం, మహమ్మద్ మోహిజుద్దీన్, చింతకుంట శ్రీకాంత్, వంటేద్దు సునీత బాల్ రెడ్డి, కండెల రాజు, మన్నే నిరంజన్ దాస్, సమీనా బేగం, దుర్గప్ప గారి సరళ ఆంజనేయులు గౌడ్, పంబల్ల లలిత భిక్షపతి, వివిధ శాఖల అధికారులు విద్యుత్ శాఖ ఏ ఈ రామ్మూర్తి, ఆర్టీసీ సూపరింటెంట్ ఎం.లక్ష్మణ్, వైద్య ఆరోగ్యశాఖ సిటిఓ సాలు బాయ్, ఏఈలు రాజకుమార్, సురేష్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ ఏఈ ఎన్.కిష్టయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి... పేదల ఆరోగ్య ప్రదాయిని

## పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి



**పజాపక్షం/ కొండాపూర్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం సహాయ నిదులను ఎప్పటికప్పుడు మంజూరు చేయదంతో నిరుపేదల ఆరోగ్యాలకు వరప్రదాయినిగా మారిందని గొల్లపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గొల్లపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారురునికి రూ. 38 వేల సిఎం సహాయ నిధి చెక్కును అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన నిరుపేద తరగతుల సంక్షేమాలను ఆర్థికంగా ,రాజకీయంగా నిలదొక్కేందుకు అనేక పథకాలు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించన్నారు. రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా నియోజకవర్గంలో నిరుద్యోగులకు ,ఉద్యోగ కల్పనకు నూతన పరిశ్రమలను స్థాపనలకు శ్రీకారం చుట్టిందన్నారు. మాజీ ఎమ్మెల్యే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అభివృద్ధికి అంకిత భావంతో సమగ్ర పాలనపై దృష్టి పెట్టారన్నారు. నమ్ముకున్న ప్రజలకు ఆపదొస్తే ఆపన్న హస్తంగా ఆర్థికంగా ఆదుకునే దయాశాలిగా రాష్ట్రంలోనే జగ్గారెడ్డి పేరు మారుమోగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు సత్యనారాయణ, శ్రీకాంత్, రామయ్య, ఆన్వర్ పాషా, నాయకులు బాలరాజు గౌడ్, నాగిరెడ్డి ,వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొదటి విడత వార్డు సభ్యుల శిక్షణ



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలం లోని మొదటి విడత వార్డు సభ్యుల 5 రోజుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో కృష్ణ మూర్తి తెలిపారు. మండలం లోని ముప్పిరెడ్డి పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ నెల 23 నుంచి నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు మండల ఇన్చార్జి ఎంపీడీవో కృష్ణ మూర్తి శనివారం శిక్షణ తరగతి కార్యాలయంలో శిక్షణ ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, టీఓటిలు నవీన్ కుమార్, సంగమేశ్వర్, బాలకృష్ణ, ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను విడనాడండి... సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు నో చెప్పండి




**ప్రజాపక్షం/సంగారెడ్డి :** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సంగారెడ్డి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ అలవాటును విడనాడండి.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు నో చెప్పండి అనే అంశంపై అవగాహన కార్యక్రమం మార్చి28న శనివారం ఇస్నాపూర్ లోని మంజీరా కాలేజ్ ఆప్ ఎడ్యుకేషన్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రధాన కార్యక్రమమైన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించడినది. ఈ కార్యక్రమంలో ఎస్ విజయ లక్ష్మి ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి. శీరిష్ అసెస్టెంట్ ఎన్విరాన్ మెంటర్ ఇంజనీర్ టీజీపిసిబి పాల్గొని ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను సమగ్ర వివరాలను అందించారు. ఆమె భారత దేశంలో అమలులో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ నిర్వహణ నియమాలు ,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం 2022 ,ఎక్స్‌టెండెంట్ ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలటీ (ఈపిఆర్) విధానాల ప్రాముఖ్యతను వివరించారు. అదనంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లక్షణాలు జులై 1, 2022 నుండి అమల్లోకి వచ్చిన నిషేధంపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మంజీరా కాలేజ్ ఆప్ ఎడ్యుకేషన్ చైర్మన్ డి. జగన్ మోహన్, డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, డాక్టర్ పల్వపాటి బాబు బిఇడి కళాశాల ఇంచార్జీ పాల్గొన్నారు. మొత్తం సుమారు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులందరూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు ప్రమాణం చేసి పర్యావరణహిత చర్యలను పాటించేందుకు తమ కట్టుబాటును వ్యక్తం చేశారు.

# ఘనంగా ఎడ్ల బండ్ల ప్రదర్శన



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండలం పరిధిలోగల ముస్లాపూర్ గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సిఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, శంకరంపేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాలువల భూసేకరణకు గ్రామసభ



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండలం లోని బైరాన్‌పల్లి గ్రామంలో జెసిఆర్ డిఎల్ ఐఎస్ ఫేజ్ 3 కాలువల భూసేకరణకు సంబంధించి ధూల్మిట్ట తహశీల్దార్ వై. శ్యామ్ ఆధ్వర్యంలో శనివారం బైరాన్‌పల్లి గ్రామపంచాయితీ ఆవరణలో గ్రమామస్తుల సమక్ష్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్యామ్ మాట్లాడుతూ, బైరాన్‌పల్లి గ్రామంలో జెసిఆర్ డిఎల్ ఐఎస్ ఫేజ్ 3 కాలువల భూసేకరణకు సంబంధించి 34 మంది రైతులు 6.34 ఎకరాల భూమిని కోల్పోతున్నట్లు తెలిపారు. 2013 సెక్షన్ 11(1) ప్రకారం కాల్వ ద్వార భూమిని కోల్పోతున్న భూ యజమానులకు సరైన నష్టపరిహారాన్ని చెల్లించటానికి నోటిఫికేషన్ కూడ జారీ చేయబడినదని తెలిపారు. అభ్యంతరాలు ఎమైనా ఉంటే తెలుపాలని ఈసందర్భంగా భూ నష్ట యజమానులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్మ రాజమల్లయ్య, నాయబ్ తహసీల్దార్ ఫయిాం, భూ సేకరణ నాయబ్ తహసీల్దార్ అరవింద్, గిర్ధావరి రవీందర్, జిపిఓ, ఏజెన్సీ విభాగం అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ కుమార్ నూతన గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ పెరుమాళ్ గౌడ్, మాజీ సర్పంచ్ సుభాష్, నరేష్, హరిప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# మత్తులో ముంచే...మాదక ద్రవ్యాలను దరిచేరనీయవద్దు

## జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్

**ప్రజాపక్షం / గజ్వేల్:** మత్తులో ముంచే మాదక ద్రవ్యాలను యువత దరిచేరనీయవద్దని గజ్వేల్ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ పేర్కొన్నారు. గజ్వేల్ రన్నర్స్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 12 వ తేదీ ఆదివారం రోజున జరగనున్న ప్రోమో రన్ పోస్టర్ ను శనివారం కోర్టు ఆవరణలో ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో వ్యాయామం, యోగా, క్రీడలపై ఆసక్తి పెంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్రస్తుంత యువత గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని స్పష్టం చేశారు. గజ్వేల్ రన్నర్స్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. అనంతరం గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు, తొగుట సీఐ ఎస్కే లతీఫ్, ఎస్ఐలు అరుణ్, మహిపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రఘుపతి, మానస, కృష్ణారెడ్డి,, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, నిఖిల్ రెడ్డి, రమేష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, కరుణాకర్, సత్యం, ఆంజనేయులు, నరేష్ గౌడ్, ముస్తఫా, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీయే రాజమార్గం

## జూనియర్ సివిల్ జడ్జి ఎం.హేమలత




**ప్రజాపక్షం/నర్సాపూర్ :** రాజీయే రాజమార్గమని నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎం హేమలత అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిప్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కక్షిదారుల మధ్య రాజి కుదిరించి వీలైన కేసులను కొట్టివేశారు. ఈ సందర్భంగా జడ్జి హేమలత మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని ,లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇరు వర్గాల కు చెందిన వారు క్షణికావేశంలో తగాదాలు పడి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరిగి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ రాఘవేందర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ శ్రీధర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, లీగల్ సర్వీస్ బెంచ్ మెంబర్ న్యాయవాది మధు శ్రీ శర్మ, లీగల్ సర్వీస్ న్యాయవాది సిహెచ్ స్వరూప రాణి, సీనియర్ న్యాయవాది ఏ అంజిరెడ్డి, శ్రీనివాస్, న్యాయవాదులు సత్యనారాయణ, సుధాకర్, ఆనంద్ కుమార్, ప్రభు, రాజు నాయక్, రవి నాయక్, ఎం ఏ బేగ్, బ్యాంకు మేనేజర్, కోర్టు కానిస్టేబుల్స్, లీగల్ సర్వీస్ సిబ్బంది ,కోర్టు సిబ్బంది , కక్షిదారులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో బోనాలు



**ప్రజాపక్షం/పాపన్నపేట:**మండల కేంద్రమైన పాపన్నపేటలో శ్రీరామనవమి స ం దర్భంగా వెంకటేశ్వర, వీరభద్ర జాతర కనుల పండుగగా నిర్వహిస్తున్నారు. రె ండవ రోజు శనివారం బోనాల ఊరేగిం పు కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమ ంలో పెద్ద ఎత్తున గ్రామ మహిళలు పా ల్గొన్నారు. ఆదివారం లంకాదహనం కా ర్యక్రమం ఉంటుందని సర్పంచ్ లింగంపేట పావని నరేందర్ గౌడ్ వెల్లడించా రు?

## ఇసుక అక్రమ డంప్ సీజ్



**ప్రజాపక్షం/పావన్నపేట** : కొడుపాక గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసి న 15 ట్రాక్టర్ల ఇసుకను శుక్రవారం రా త్రి సీజ్ చేసినట్లు తహశీల్దార్ సతీష్ తెలిపారు. మంజీర నది నుండి కొంత మంది అక్రమంగా ఇసుక తీస్తున్నట్లు వచ్చిన స మాచారం మేరకు కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా ఇసుకు తీస్తే, సీజ్ చే స్తామన్నారు. కార్యక్రమంలో ఆర్పి సత్తు స్వామి, పోలీసులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ల శిక్షణ విజయవంతం



**ప్రజాపక్షం/నిజాంపేట్** : నిజాంపేట్ మండల లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ని ర్వహించిన వార్డు మెంబర్ల శిక్షణ తరగతులను మొదటి బ్యాచ్ వార్డు మెంబెర్స్ కు 5 రోజుల శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని, చివరి రో జు అయిన శిక్షణలో పాల్గొన్న వార్డు మె ంబర్లకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జ రిగిందని ఎంపిడిఓ రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంపిఓ నర్సింహా రెడ్డి, ట్రైనర్ లు కుమార్, శ్రీకాంత్, అశోక్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శు లు మరియు వార్డు మెంబెర్స్‌లు పాల్గొన్నారు.

## ఎస్‌టియు మండల అధ్యక్షుడుగా ఆదిత్యగౌడ్

**ప్రజాపక్షం/రేగోడ్** : మండల కేంద్రంలోని తెలంగాణ ఎస్ టి యు నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షుడిగా ఆదిత్యగౌడ్ ఉపాధ్యక్షుడిగా రిషిత మండల మహిళా ఉపాధ్యక్షులుగా అనూష ప్రధన కార్యదర్శిగా నరేష్, కార్యదర్శి మహేందర్, బాధ్యతలు సేకరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు

## పంటలు ఎండిపోతున్నా పట్టించుకోని కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/గజ్వేల్** : నాణ్యమైన విద్యుత్ సరఫరాలో గజ్వే ల్ నియోజకవర్గ రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షత చూ పుతోందని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గజ్వేల్ లోని కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీ డియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన ప ం ట లు ఎండిపోతున్నప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ప ట్టించుకోవడంలేదని విమర్శించారు. ముఖ్యంగా అధికార పార్టీ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో 18 గంటల మెరుగైన వి ద్యుత్ సరఫరా అందిస్తూండగా, 12 గంటల విద్యుత్ సరఫరాతో ఈ ప్రాంత రైతులను నిర్లక్ష్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే గజ్వేల్ నియోజకవర్గంలో 14 గంటల నా ణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు సంబంధిత అధికారు లు పేర్కొన్నప్పటికీ క్రింది స్థాయిలో అందుకు భిన్నమైన ప రిస్థితులు నెలకొన్నట్లు చెప్పారు. అయితే పక్క నియోజకవర్గాల్లో 18 గంటల విద్యుత్ సరఫరా చేస్తుండగా, గజ్వేల్ ప్రాంత రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి కోపం ఎందుకని నిలదీశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి స్పందించి పంటలు ఎండిపోకుండా చూడాలని కోరారు. అంతేకాకుండా నాణ్యమైన 18 గంటల విద్యుత్ సరఫరా అయ్యేలా చొరవ తీసుకోవాలని తెలిపారు. అన్నదాతల అభ్యున్నతికి అన్ని పార్టీలు కలసి రావాలని ఆకాంక్షి ంచారు. లేనిపక్షంలో రైతులను చైతన్యం చేస్తూ సబ్ స్టేషన్లు, విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టాల్సి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, జేఏసీ చైర్మన్ నర్సింగరావు, కౌన్సిలర్ సంతోష్ గుప్త, నేతలు రవీందర్, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్లు అప్పగించడంలో చేతులెత్తేసిన ఇన్కార్



**పజాపక్షం/పటాన్‌చెరు** : పటాన్‌చెరు సాకి చెరువు వద్ద భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టిన ఇన్కార్ లేక్ సీటీ యాజమాన్యం మోసాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఆపార్ట్ మెంట్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్లాట్లు అప్పజెప్పాలంటూ సుమారు 450 గ్రూపు సభ్యులుగా ఉన్న భాదితులు శనివారం ఇన్కార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు న్యాయం చేయాలంటూ ప్లే కార్డులను ప్రదర్శిస్తూ మీడియాలో మాట్లాడారు. 2021 లో పటాన్‌చెరు సాకి చెరువుకి ఆనుకొని సుమారు 6 ఎకరాల్లో విస్తీరణంలో 1500 ప్లాట్‌లతో నిర్మాణం పనులు మొదలు పెట్టి ఇప్పటివరకు నిర్మానం పూరి చేయలేదని బాదితుల ఆరోపించారు. ఐదేళ్లు గడిచిన నిర్మాణం పూర్తి కాకపోవడంతో చేసేదేమి లేక ధర్నాకు దిగాల్సివచ్చిందని వారు తెలిపారు. 2024 జూన్ లోనే ప్లాట్లు అప్పగిస్తామన్న చెప్పిన ఇన్కార్ యాజమాన్యం గడువు ముగిసినా ప్లాట్లు అప్పగించలేదన్నారు. గత రేండేళ్లుగా ప్లాట్లు అప్పగించాలని ఇన్కార్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్లాట్లు మాకు అప్పజెప్పకుండా నిర్మాణం పూర్తి చేయకుండా మా వద్ద నుండి కోట్లలో డబ్బులు వసూలు చేసి కోకాపేట్ శంషాబాద్, కోహెడ, తదితర ప్రాంతాల్లో మరో ఆరు ప్రాజెక్టులకు డబ్బులు పెట్టుబడి పెట్టి మమ్మల్ని మోసం చెసిందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం బ్యాంకులు సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా ఇన్కార్ సంస్థ యాజమాన్యం ప్లాట్లు అప్పగింతపై స్పష్టత ఇవ్వాలని లేని యెడల టీజీ రేరాకు ఆశ్రయించి తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

## అగ్ని వీర్ నియామకాల కోసం రిక్రూట్‌మెంట్

### యువత సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి** : భారత్ సైన్యంలో అగ్నివీర్ నయామకాలు కోసం రిక్రూట్మెంట్ 2027 సంవత్సరానికి సంబందించిన నోటిపికేషన్ విడుదలైందని ఆసక్తి కలిగిన యువత ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ జాయిన్ ఇండియన్ ఆర్మీ పోర్టల్ (www . joinondianarmy nic .in) ద్వారా పిబ్రవరి 2026 నుండి 1 ఏప్రిల్ 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అదికారిక నోటిపికేషన్ ను పూర్తిగా చదవాలని అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు ,వైద్య పరీక్షలు వంటి దశల ఉంటాయని తెలిపారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేశ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. యువత శారీరక దారుడ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిత్య వ్యాయామం ,పరుగు ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు చేసుకోవాలని సూచించారు.

**దరఖాస్తు విదానం, ఎంపిక ప్రక్రియ** : పరిక్షల తేదీలు ,ఇతర పూర్తి వివరాల కోసం పై అధికారిక వెబ్ సైట్స్ ను సందర్శిచగలరని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ పేర్కొన్నారు.

**విద్యార్హతలు ..**

అభ్యర్థులు 10వ తరగతి / మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత సాదించి ఉండాలి, 5 ప్రదాన విషయాలలో మొత్తం 45 శాతం మార్కులు ఉండాలి, ప్రతి విషయానికి కనీసం 33 శాతం మార్కులు తప్పని సరి. ఇతర అర్హతలు వయస్సు 17.5 నుండి 22 సంవత్సరాల మద్య ఉండాలి , ఎత్తు ప్రాంతానుసారం నిర్ధేశిత ప్రమాణాలు వర్తిస్తాయి ,చాతి కొలత కనీసం 77 సెం.మీ, విస్తరణతో 82 సెం.మీ వరకు ఉండాలి

## సంగారెడ్డి రాజీవ్ పార్క్‌లో స్విమ్మింగ్ పూల్ ప్రారంభం

**ప్రజాపక్షం/సంగారెడ్డి** : క్రీడాభివృద్దిలో భాగంగా స్పోర్ట్స్ ఆథారిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ పార్క్‌ను ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను శనివారం టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి ,రెవెన్యూ అదనపు కలెక్టర్ మాదురి ,సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీఐఐసి చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ పార్క్ పక్కన ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాభివృద్దిలో భాగంగా సుమారు రూ. 20 లక్షల వ్యయంతో ఈ పూల్‌ను పునరుద్దరించినట్లు తెలిపారు. యువతలో క్రిడల పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకోవడానికి ఇటు వంటి సదుపాయాలు ఎంతో ఉపయోగడపడతాయని పేర్కొన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా పిల్లలు , యువత పాల్గొనాలని అఖిలేష్ రెడ్డి కోరారు.స్విమ్మింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రీడా నైపుణ్యాలు అబివృద్ధి చెందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల అధికారులు క్రీడా విభాగం సిబ్బంది కౌన్సిలర్స్ ప్రజాప్రతినిధులు క్రీడాభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో కాటేజీల నిర్మాణం చేపట్టాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట** : పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని క్షేత్రంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా కాటేజీల నిర్మాణం చేపట్టాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి శనివారం ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలోనే ప్రసిద్ధమైన ఆలయాల్లో రెండవది. ఈ ఆలయానికి ప్రతిరోజు వేలాది సంఖ్యలో భక్తులు క్షేత్రానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటారు. సరైన వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని12 కాటేజ్‌లు నిర్మాణానికి 7 కోట్లు తోపాటు పార్కింగ్ స్థలం. ఫుడ్ కోర్ట్, గ్రానైట్, సిట్టింగ్ బెంచ్ లు, అప్రోచ్ రోడ్లు, ప్రత్యేక విద్యుత్ సరఫరా లైన్ లు ఏర్పాటుకు ప్రభుత్వానికి సమగ్ర నివేదికను పంపమన్నారు. ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి మంజూరు చేయాలన్నారు.

## రెండో విడత వార్డు సభ్యుల శిక్షణ పూర్తి: ఎంపిడిఒ



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట** : మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యిందని ఎంపీడీఓ క్రాంతి కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షన కార్యక్రమాలు పూర్తయ్యాయని చెప్పారు. ఈ శిక్షణలో గ్రామ పాలనలో వార్డు సభ్యుల పాత్ర, బాధ్యతలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలు, పారదర్శకత, ప్రజలతో సమన్వయం వంటి ముఖ్య అంశాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలులో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జాకీర్ హుస్సేన్, మాస్టర్ ట్రైనర్లు తస్లీమ్ పాషా, లింగప్ప, ప్రవీణ్, సోనేశ్వర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/కౌడిపల్లి** :మండల పరిధిలో ని వెంకటాపూర్ గ్రామానికి ఎంపీ రఘునందన్ రావు సహకారంతో 10 లక్షల రూపాయలు ఇతర నిధులు ఏడు లక్షల రూపాయలు సిసి రోడ్ల నిమిత్తం మంజూరయ్యాయి. గ్రామానికి సిసి రోడ్ల కోసం 17 లక్షల రూపాయలు మంజూరు కావడంతో శనివారం రోజున జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు రాజేందర్ సర్పంచ్ లక్ష్మీ కుమార్, సిసి రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. గ్రామానికి సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించిన రఘునందన్ రావుకు సర్పంచ్ లక్ష్మి కుమార్, ఉప సర్పంచ్ మౌనిక మహేష్ యాదవ్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు శంకర్, నాయకులు రాగం సతీష్, శ్రీశైలం, పర్వతాలు, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/టేక్మాల్** : తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలు అవుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్పెషల్ హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ శిబిరంలో గైనకాలజిస్ట్, పిడియాట్రిక్, జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిషియన్, ఐ స్పెషలిస్ట్, డెంటల్ సర్జన్ లు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, చికిత్స అందించనున్నారు. మండలంలోని అన్ని గ్రామాలు, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.

# లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం : జడ్జి నాగేశ్వర్ రావు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌ల ద్వారా కక్షిదారులకు త్వరితగతిన న్యాయం లభిస్తుందని తెలిపారు. పరస్పర రాజీ ద్వారా సమయం, ఖర్చు ఆదా అవుతాయని చెప్పారు. బ్యాంకుల వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని బకాయిదారులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్,




సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, అసిస్టెంట్ పబ్లిక్ క్లాసిక్యూటర్ జి ప్రణయ్, మెట్పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,మెట్పల్లి సీఐ అనిల్ కుమార్, మెట్పల్లి పోలీస్ సర్కిల్ పరిధి ఎస్సైలు, మెట్పల్లి ఎస్సై, పబ్బా కిరణ్ కుమార్, మల్లాపూర్ ఎస్సై అనిల్ కుమార్. ,ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్, లోక్ అదాలత్ మెంబర్లు, వడ్డేపల్లి శ్రీనివాస్, జెడి సుధాకర్, మీడియేషన్ కోఆర్డినేటర్లు, ఓజ్జల శ్రీనివాస్, బక్కురి రమేష్, తునికి వేణుగోపాల్, బార్ అసోసియేషన్ సభ్యులు, వివిధ బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లు, సిబ్బంది, న్యాయవాదులు, అధికారులు, బ్యాంకు ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి రుణాలపై 'పెద్దపల్లి'కి పురస్కారాలు!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** స్త్రీనిధి రుణాల పంపిణి, రికవరీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను పెద్దపల్లి జిల్లాకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ పురస్కారాలు లభించాయి. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన స్త్రీనిధి 13వ జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ధనసరి సీతక్క, సెర్ప్ సీఈవో అండ్ మెప్మా ఎం.డి. దివ్య దేవరాజన్‌ల నుండి పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) జె.అరుణశ్రీ పురస్కారం అందుకున్నారు. మున్సిపల్ పరిధిలో మెప్మా రుణాల పంపిణి, వసూళ్లలో అగ్రస్థానంలో నిలిచినందుకు జిల్లా ప్రాజెక్టు డైరక్టర్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ఈ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సెర్ప్ స్త్రీనిధి కార్యకలాపాలను విజయవంతంగా అమలు చేయడం పట్ల డి.ఆర్.డి.వొ. అధికారి ఎం.కాళిందిని పురస్కారం అందుకున్నారు. అదేవిధంగా విశేష ప్రతిభ కనబరిచిన అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బి.రవీందర్, రీజినల్ మేనేజర్ ఆర్.దుర్గాప్రసాద్‌లకు పురస్కారాలను అందజేశారు.

## 'ఖని'లో ఆగని కల్తీ... కల్తీ...!



✻ వరుస తనిఖీలు, జరిమానాలు!!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలోని పలుచోట్ల రెస్టారెంట్లు, హోటళ్లు, దుకాణాల్లో నాణ్యత లేని వస్తువులతో ఆహార పదార్థాలు తయారుచేస్తూ ప్రజల ఆరోగ్యాలతో వ్యాపారులు చెలగాటమాడుతున్నారు. ఇటీవల గోదావరిఖని పట్టణంలోని ఓ ప్రముఖ రెస్టారెంటులో జిల్లా ఆహార భద్రతాధికారులు తనిఖీ నిర్వహించి ఆహార పదార్థాల్లో బొద్దింకలను గుర్తించారు. తాజాగా శనివారం రామగుండం నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు లక్ష్మి నగర్‌లోని పలు షాపుల్లో తనిఖీలు చేపట్టారు. నాణ్యత లేని వస్తువులతో ఆహార పదార్థాలు తయారు చేస్తున్న ఓ బార్ అండ్ రెస్టారెంట్, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగిస్తున్న ఓ బేకరీ, మరో జ్యూస్ సెంటర్ నిర్వాహకులకు జరిమానాలు విధించారు. లీలా బార్ అండ్ రెస్టారెంట్‌కు రూ.5 వేలు, వైష్ణవి స్వీట్స్ అండ్ బేకరీకి రూ.3 వేలు, లిమ్రా ఫ్రూట్ జ్యూస్ సెంటర్‌కు రూ.3 వేలు జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో రామగుండం నగరపాలక సంస్థ సానిటరి ఇన్స్‌పెక్టర్లు నాగభూషణం, సంపత్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, జవాన్లు దయానంద్, అశోక్‌లు పాల్గొన్నారు.

## విద్యారంగానికి ఇచ్చిన హామీ అమలు చేయాలి

✻ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్

**ప్రజాపక్షం/జగిత్యాల :** విద్యారంగానికి నిధులు కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామిని తక్షణమే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు హాజరై మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్న విధంగా విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 8,500 కోట్ల స్కాలర్‌షిప్‌లతో పాటు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయింపు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెస్ చార్జీలు పెంచినప్పటికి వాటికి సంబంధించిన బిల్లులు రెగ్యూలర్‌గా విడుదల చేయడం లేదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ చంద్, నాయకులు రాజేష్, రాకేష్, హరిహరణ్, బన్ని, శివ తదితరులు ఉన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది



కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రమణ

**ప్రజాపక్షం/జగిత్యాల :** కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రమణ ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం సిఎం సహాయ నిధి చెక్కులను 24 మంది లబ్ధిదారులకు రమణ పంపిణీ చేసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. శాసన మండలి సమావేశాల్లో సంక్షేమ ఊసే లేదన్నారు. బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నిత్యం ఢిల్లీ పర్యటనలకే పరిమితమవున్నారన్నారు. ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ వివిధ కార్యక్రమాల ద్వారా పోరాటాలు చేస్తుందని, వైఫల్యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లినా కనీస స్పందన లేదన్నారు. ఫీజు రియింబర్స్‌మెంట్‌పై గవర్నర్ ప్రసంగంలో ఊసే లేదన్నారు. ఆరు పంటకు ఇవ్వాల్సిన రైతు బంధు మూ డు పంటలకే ఇచ్చారన్నారు. రైతు వ్యతిరేఖిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండిపడ్డారు. కామారెడ్డి డిక్లరేషన ఏదని సిఎంను ప్రశ్నించారు. బిఆర్ఎస్ 9 సంవత్సరాల పాలనలో 43 వేల కోట్లు అభివృద్ధికి వెచ్చించామని గుర్తు చేశారు. హామీల అమలు చేసే వరకు సర్కారుపై రోజుకో ఉద్యమం చేస్తామన్నారు. జీవన్ రెడ్డి పార్టీ మారడంపై రమణ స్పందించారు. సమయానికి అనుకూలంగా, పార్టీకి అనుగుణంగా ఎక్కడైతే గౌరవం లభిస్తుందో అక్కడ నాయకుడు ఉండడం సహజమన్నారు. ఉద్యమ నేత కెసిఆర్ సలహాలు, సూచనలతో ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ఐల్నేని సాగర్ రావు, హరిచరణ్ రావు, కోరుకంటి రాము, అవారిశివ కేసరి బాబు, హరీష్. ఐల్నేని వెంకటేశ్వర్ రావు, దయాల మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లి జిల్లాస్థాయి 'గౌడ ఆత్మీయ సన్మానం' నేడు!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జిల్లాలో ఇటీవల నూతనంగా గెలుపొందిన గౌడ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, జిల్లాలో పనిచేస్తున్న గౌడ పాత్రికేయులకు ఆదివారం ఉదయం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధి బాల సాని ఈశ్వర్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు గత వారం రో జులుగా జిల్లాలోని 14 మండలాల అన్ని గ్రామాల్లో, ప్రధాన పట్టణాల్లో ఆహ్వాన పత్రికలను పంపిణి చేసి అందరిని ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ కులస్తుల హక్కుల సాధనకు విశేషమైన కృషి చేసిన మల్యాల రామచంద్రం గౌడ్‌ను ప్రత్యేకంగా సన్మానించనున్నట్లు తెలిపారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో పెద్దపల్లి జిల్లాలోని గౌడ కుల బంధువులందరిని ఒకేచోటకు చేర్చి ఐక్యతను బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివా రం ఉదయం జరిగే ఈ గౌడ ఆత్మీయ సన్మాన కా ర్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## గ్రామ పంచాయాతీ రికార్డులు పరిశీలన

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానంలో డిపివో మదన్ మోహన్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పెంబట్ల కోనాపూర్ గ్రామ పంచాయతీలలోని రికార్డులను పరిశీలించి, డ్రైనేజి సోక్‌పిట్, నర్సరీలను, ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో డిపివో మదన్‌మోహన్ పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సలీమ్, సర్పంచులు కొలపాక రాధ రాజు, ఆకుల రమేష్, ఉప సర్పంచ్‌లు ప్రభాకర్, కిష్టయ్య, పంచాయితీ కార్యదర్శులు తిరుపతి, నరేష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మెట్‌పల్లి కళాకారుల నృత్య ప్రదర్శన

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** శ్రీరామనవమి సందర్భంగా అరుణాచలం దేవస్థానంలో జాతీయ స్థాయి నృత్య ప్రదర్శన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని అరుణాచలం దేవస్థానం సౌజన్యంతో నిర్వహించగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన నటరాజ నృత్య కళానిలయం ఆధ్వర్యంలో పచ్చిమట్ల భూపతి గౌడ్ నేతృత్వంలో పది మంది చిన్నారులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలు అందించారు.చిన్నారుల నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకుని, భక్తి వాతావరణాన్ని నెలకొల్పాయి.కార్యక్రమం ముగింపులో నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులను బంగారు పతకాలతో సన్మానించారు.అలాగే గురువు పచ్చిమట్ల భూపతి గౌడ్ ని కూడా బంగారు పతకంతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, భక్తులు చిన్నారుల ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## రేపు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/పెగడపల్లి :** మండల కేంద్రమైన పెగడపల్లిలో ఏప్రిల్ 14న నిర్వహించనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం (మార్చి 30) ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాలే అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాటుకు నిర్ణయించడమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు,బీసీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కమిటీ ఎన్నికకు సహకరించాలని కోరారు.ఈ ముందస్తు సన్నాహక సమావేశంలో మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల ప్రదీప్, అంజయ్య, కొత్తూరు బాబు తదితరులు పాల్గొని వేడుకల విజయవంతానికి పలు సూచనలు చేశారు.

## వాట్సప్ చేయండి... సమస్య పరిష్కరిస్తా!

పైప్‌లైన్ లీకేజీ పనులను పర్యవేక్షిస్తున్న మేయర్ మహంకాళిస్వామి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక సేవలకు సంబంధించి ఎక్కడ ఏ లోపం తలెత్తిన వెంటనే 9392483959 వాట్సప్ ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుకు సంబంధించిన సమాచారం, ఫోటో కూడ పంపించాలని, తక్షణ సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని మేయర్ మహంకాళిస్వామి తెలిపారు. శనివారం గోదావరిఖని శారదానగర్ పి.జి. కళాశాల ఎదుట తాగునీటి సరఫరా పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను మేయర్ అక్కడే కూర్చొని పర్యవేక్షించారు. ప్రశాంత్‌నగర్ నుంచి పవర్‌హౌజ్‌కాలనీ వరకు 4 డివిజన్లకు నీటి సరఫరా అంతరాయం లేకుండా పనులు పూర్తి చేయాలన్నారు. నీటి పొదుపు, కనెక్షన్‌కు వాల్వ్ అమరిక ద్వారా ప్రతిఒక్కరూ వేసవి కాలంలో నీరు వృధా కాకుండా చూడాలని మేయర్ కోరారు.